నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
4 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

మరికొన్ని గంటల్లో లెక్కింపు.. రెండు ప్రధాన పార్టీలు.. 12 నియోజకవర్గాలు.. ప్రతి నిమిషం ఉత్కంఠ.. ఏం జరగబోతుంది.. ఎవరి అంచనాలు తారుమారు కానున్నాయి.. ఎవరిని ప్రజలు ఆదరించనున్నారు. జిల్లాలో పోటీ చేసిన అభ్యర్థులు, వారి అనుచరుల్లో తీవ్ర ఉత్కంఠ.. పేదింటి బిడ్డ అంటూ పెత్తనందారుడైన వైకాపా మరో ఛాన్స్ అనే తీరుతో.. ప్రజాపక్షం అంటూ తెలుగుదేశం పార్టీ బరిలో నిలిచిన ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి.. దీంతో ఇరుపార్టీలలో ఎన్నికల ఫలితాలు హై టెన్షన్‌ను క్రియేట్ చేస్తున్నాయి.

# నేడే 'ఢీ' సైడ్!!

- కొన్ని గంటల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం
- అభ్యర్థుల రాజకీయ భవితను తేల్చనున్న ఫలితాలు
- ఇప్పటికే ఎగ్జిట్‌పోల్స్ సర్వేల్లో కూటమిదే పీఠం
- అభ్యర్థుల గుండెల్లో మొదలైన లబ్‌డబ్
- ఒంగోలుకు చేరుకుంటున్న అభ్యర్థులు, పార్టీ క్యాడర్
- నగరంలో హోటళ్లన్నీ హౌస్‌ఫుల్ బోర్డులు
- గెలుపు ధీమాలో అభ్యర్థులు, ఫలితాలపై ఉత్కంఠ





సూర్యప్రతినిధి - ఒంగోలు

వన్ డేలో.. అభ్యర్థుల భవితవ్యం.. ఢీ సైడ్ కానుంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం ఎవరిని వరిస్తుందో అనే ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన 2024 ఎన్నికల ఫలితాలు కోసం అభ్యర్థులతో పాటు యావత్తు రాష్ట్ర ప్రజానీకం ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఆ ఎదురుచూపులు కాస్తా ఒక్క రోజు చేరాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 అసెంబ్లీ సీట్లు, పార్లమెంట్ స్థానానికి పోటాపోటీగా జరిగిన ఎన్నికల తీరును బట్టి ఎవరికి వారే గెలుపు ధీమాలో ఉన్నారు. ఫలితాలు సమయం అతి చేరువకు రావడంతో అభ్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ఇప్పటి వరకు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ వచ్చినప్పటికీ 24 గంటల్లో వెలువడే ఫలితాలు అభ్యర్థులు రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నా యి. దీంతో ఎవరికి వారే అంతరంలో అభ్యర్థులు మౌనరాగాలు తీస్తున్నారు. ఎలా ఫలితాలు వస్తాయోనని ఆలోచనలతో పాటు ఒక రక మైన భయం అభ్య ర్థులను వెంటాడుతుంది. మే 13న పోలింగ్ పూర్తయినప్పటికీ సుమారు మూడు వారాల పాటు ఫలితాలకు సమయం ఉండటంతో ఉత్కంఠగా నెట్టుకొచ్చిన పార్టీలు మరో కొన్ని గంటల్లో ఫలితాలు వెలవడనుండటంతో హైటెన్షన్‌లో ఉన్నారు.

## నియోజకవర్గాలకు చేరుకున్న అభ్యర్థులు

మరోకొన్ని గంటల్లో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కానుండటంతో అభ్యర్థులు తమ నియోజకవర్గాలలో మకాం వేశారు. కౌంటింగ్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహణతో పాటు, కౌంటింగ్ హాల్‌లో అనుసరిం చాల్సిన విధానాలపై దిశనిర్దేశం చేసుకుంటున్నారు. ఇప్పటికే అన్ని రకాలుగా సమాయత్తం అయిన అభ్యర్థులు వివిధ నియోజక వర్గాలలోని తమ ఏజెంట్లను కౌంటింగ్ జరిగే జిల్లా కేంద్రానికి ఇప్పటికే ఏజెంట్లను తరలించారు. 4 తేది తెల్లవారు జాము నుంచి కౌంటింగ్ హాల్ వద్దకు చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

## కౌటింగ్ ఏర్పాట్లు పూర్తి

4వ తేదిన జరిగే ఎన్నికల కౌంటింగ్‌కు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని నియోకవర్గాలకు ఒంగోలులోని రైస్ కళాశాలలో ఏర్పాట్లు చేయగా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరు నియోజవకర్గం ఎన్నికల కౌంటింగ్ నెల్లూరులోని ప్రియదర్శిని కళాశాలలో చేపట్టనున్నారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జరగనుంది. దీంతో ఆయా పార్లమెంట్ పరిధిలో కౌంటింగ్ ఏర్పాట్లను అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా చేపట్టింది.

## నగరంలో హొటళ్లు ఫుల్

కౌంటింగ్ సందర్భంగా ఒంగోలు నగరంలోని హొటళ్లన్నీ హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టాయి. ఇప్పటికే ఇరుపార్టీ అభ్యర్థులకు చెందిన నాయకులు, ఏజెంట్లు, పార్టీ వర్గీయులు భారీగా ఒంగోలు నగరానికి చేరుకున్నారు. దీంతో 4వ తేది ఫలితాలు ఎవరికి విజయాన్ని వరిస్తుందో అనే ఆత్రుత సర్వత్రా నెలకొంది.

## ట్రెండింగ్‌లో నిలవనున్న కూటమి

దేశ వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ముగియడంతో శనివారం నుంచి ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. అత్యధిక సర్వేలు రాష్ట్రంలో కూటమిదే ప్రభుత్వం అని ఒక నిర్ణయానికి వచ్చిన తరుణంలో 4న జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో తొలుత పోస్టల్ బ్యాలెట్‌తో కౌంటింగ్ ప్రారంభం కానుంది. దీంతో పోస్టల్ బ్యాలెట్‌తోనే కూటమి రాష్ట్రంలో తన అధిక్యతను చాటుకుంటూ ట్రెండ్‌ను కొనసాగించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ప్రశాంతంగా ఉండండి

### పార్టీ క్యాడర్‌కు దామచర్ల పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో పార్టీ క్యాడర్ ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు దామచర్ల వీడియో సందేశం ఇచ్చారు. కౌంటింగ్‌కు పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ సహకరించాలని కోరారు. శాంతియుతంగా ఉండి రెవెన్యూ, పోలీసు శాఖాధికారులకు పూర్తిగా సహకరించాలని దామచర్ల సూచించారు.

# విజయం మనదే.. క్యాడర్ ప్రశాంతంగా ఉండాలి

### పోలీసు, రెవెన్యూ అధికారులకు సహకరించండి

### కూటమి ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు కౌంటింగ్ ప్రక్రియ జరగుతున్న నేపథ్యంలో పార్టీ క్యాడర్ ప్రశాంతంగా ఉండాలని, విజయం మనదే అని ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వీడియో సందేశం ఇచ్చారు. నేను జరగనున్న కౌంటింగ్ ప్రక్రియకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాల న్నారు. పోలీసు శాఖ, రెవెన్యూ శాఖాధికా రులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. కూటమి విజయం తథ్యం అన్నారు. అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులు గెలువబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## భగవద్గీత శిక్షణ శిబిరం ముగింపు సభ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: వాకా ట్రస్ట్, తపోవనం బాపట్ల వారి ఆధ్వర్యంలో దర్శి మస్తాన్ నగర్ కృష్ణమందిరంలో సోమవారం చిన్నారులకు భగవద్గీత శ్లోకాలు నేర్పించడం, మంత్రపుష్పం, ధ్యానం, క్లాసులు తపోవనం స్వామి వాసు దేవానంద పిల్లలకు నేర్పించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనేజ్ఞానం, ధ్యానం, యోగం చిన్నతనం నుండి పిల్లలకు అవసరమని అన్నారు. భగవద్గీత శ్లోకాలు చదివిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వాకా వినోద్ లక్ష్మి దంపతులు పాల్గొన్న పెద్దలను సత్కరించారు. ఈ శిబిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోట మల్లేశ్వరి, డాక్టర్ శ్రీనివాస్, యర్ర నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వారి నిబంధనలు పాటించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున కూడళ్ళ వద్ద ప్రజలు ఎక్కువగా గుమికూడటం వంటి పనులు చేయరాదని వేమూరు ఎస్ ఐ రాజశేఖర్ తెలియజేశారు. సోమవారం వేమూరు మెయిన్ రోడ్డు లో వర్తక,వ్యా పారులు, గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు,ఈనెల నాలుగో తేదీ ఐదో తేదీన షాపులు, హొటళ్లు మూసివేయాలన్నారు.బహిరంగ ప్రదేశాల్లో గుమికూడకుండా ఉండాలని,పోలీస్ హెచ్చరికలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.పోలీసువారి నిబంధనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పాడి రైతు సంక్షేమమే లక్ష్యం



నగరం, మేజర్‌న్యూస్ : పాడి రైతులు తక్కువ ఖర్చుతో అధిక పాల దిగుబడి సాధించవచ్చని, అందుకు జాయ్ అనే దాణా ప్రవేశపెట్టిందని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ప్రాంతీయ అధికారి పి. నాగఅప్పారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చినమట్లపూడి, అల్లపర్రు గ్రామాల్లో భట్టిప్రోలు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పాడి రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. నాగఅప్పారావు మాట్లాడుతూ పాడి రైతు సంక్షేమమే సంస్థ లక్ష్యంగా ఆవుల కొనుగోలుకు ఋణాలు మంజూరు చేస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా 17 రాష్ట్రాల్లో పాల సేకరణ చేస్తుందని, గేదెల కంటే ఆవుల పోషణ ఖర్చు తక్కువగా వుంటుందన్నారు. అతి తక్కువ ప్రీమియంతో ఇన్సూరెన్స్ చేస్తున్నామన్నారు. అవసరమైన రైతులు వెట్ ప్లస్ యాప్ ద్వారా వైద్య సహాయం పొందవచ్చని ఆయన అన్నారు. అనంతరం రైతులకు దాణా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెరిటేజ్ ఫిన్‌లీజ్ అధికారి అనూష, భట్టిప్రోలు యూనిట్ మేనేజరు షేక్ ఖాదర్‌వలి, సూపర్‌వైజర్ జె. నాగేశ్వరరావు, పాల సేకరణ ప్రతినిధులు ఎ. చిన అక్కయ్య, ఎస్.కె. షబ్బీర్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు దేవుళ్లకు ధన్యవాదాలు: తూనుగుంట్ల



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లో సాధారణ ఎన్నికల ప్రక్రియ, మంగళ వారం నాటి కౌంటింగ్ తో ఎన్నికల ప్రక్రియ పూర్తి కాబోతుందని,ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాల నుండి తెలుగుదేశం పార్టీ విజయానికి పనిచేసిన కార్యకర్తలకు,పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించబోతున్న గ్రామ ప్రజలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.సోమవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వెలబడుతున్న ఎగ్జిట్ పోల్స్ ప్రకారం జాతీయస్థాయి ప్రాముఖ్యత గల సర్వే సంస్థలు,రాష్ట్రంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమికి 23పార్లమెంటు స్థానాలు,135 అసెంబ్లీ స్థానాలు దక్కవచ్చు నని మెజార్టీ సంస్థలు వెల్లడించాయని ఈ సందర్భంగా వారందరికీ సాయిబాబా ధన్యవాదాలు తెలిపారు.కేకే సర్వే సంస్థ రాష్ట్రంలో కూటమికి 161అసెంబ్లీ,25 పార్లమెంటు స్థానాలు వస్తాయని వెల్లడించటం జరిగిందన్నారు.2019 ఎన్నికలలో వైసీపీకి 151 అసెంబ్లీ,22 పార్లమెంటు స్థానాలు వస్తాయని చెప్పిన సర్వే సంస్థ,ఈరోజు జగన్ రెడ్డి పరిపాలనకు ప్రజలు ఓటు ద్వారా చూపిన జవాబుకు నిదర్శనమని ఆ సంస్థ వెల్లడించటం జరిగిందన్నారు.తెలుగుదేశం పోటీ చేసిన 144 సీట్లలో 133 సీట్లు,జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలకు 21 గెలుస్తారని,బిజెపి పోటీ చేసిన పది స్థానాలలో 7-8 స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలియపరచడం జరిగిందన్నారు.రాష్ట్రాన్ని అంధకారమయం చేసిన జగన్మోహన్ రెడ్డి పై కోపంతో ఎక్కడికక్కడ ప్రజలు కసిగా వచ్చి ఓట్లు వేసిన ఫలితమే ఈ విజయానికి కారణమని,అన్ని వర్గాల ప్రజల ఆశలను అడియాశలు చేసి,మోసం చేసిన ఫలితమే జగన్ రెడ్డి అపజయానికి నిదర్శనమన్నారు.కౌంటింగ్ రోజు ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించకుండా, అడ్డగోలుగా మాట్లాడే వారే కౌంటింగ్ ఏజెంట్లుగా రావాలని,ఎవరిని లెక్క చేయవద్దని సజ్జల రామకృష్ణారెడ్డి కార్యకర్తలకు చెప్పటం వారి అపజయాన్ని వారే ఒప్పుకున్నట్లుగ ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ఇలాంటి దారుణాలకు ఒడిగట్టారు కనుకనే ఆ పార్టీని సముద్రంలో కలపటానికి ప్రజలు ఆవేశంతో,కోపంతో ఓట్లు వేశారన్నారు.జగన్ రెడ్డి ఓడిపోతున్నారు కనుకనే ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ విషయంలో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారంటే అదే వారి,అపజయాన్ని అంగీకరించినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు.5 లక్షల 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంపై ఆగ్రహంతో వ్యతిరేకంగా ఓట్లు వేశారన్నారు.తెలుగుదేశం పార్టీ విజయం,వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఎమ్మెల్యేగా,పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం తో భట్టిప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ప్రతాపం ఎలా ఉంటుందో అధికార పార్టీ వాళ్లకు అర్థమయ్యే విధంగా చేస్తామని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు, వారు చేసిన సేవలను బట్టి రానున్న రోజుల్లో ఆనం దబాబు గారి ద్వారా తగిన గౌరవం గుర్తింపు కలిపిస్తామ ని,భట్టిప్రో లు లో జరిగిన అవినీతి పనులపై విచారణ చేయించి, చర్యలకు ఉపక్రమిస్తామని,అలాగే భట్టిప్రో లు గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై,ప్రజలకు అందవలసిన సంక్షేమ కార్యక్రమాల పట్ల, గ్రామంలో అప్రజాస్వామికంగా వ్యవహరించిన వారిపై దృష్టి పెట్టి పని చేస్తామని ఈ సందర్భంగా సాయిబాబా గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో నాయకులు జం గం శ్యాం సన్,యార్లగడ్డ పాండురంగారావు ప్రసంగించారు.

## 9 పదుల తిమ్మరాజు మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రైతుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన తిమ్మరాజు కృష్ణమూర్తి కన్నుమూశారు. బాపట్ల నియోజకవర్గంలో ఆయనకు తెలియని రైతు సమస్యలు లేవు. రైతుల కోసం ఆయన చేయని పోరాటమే లేదు. 9 పదుల తిమ్మరాజు ఏడు దశాబ్దాలకు పైగా రైతు సమస్యలపై గళం విప్పుతూనే ఉన్నారు. ఆయన మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు.కర్లపాలెం మండలం గణపవరం మాజీ సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు,శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు తండ్రి తిమ్మరాజు కృష్ణమూర్తి 90 నిన్న ఉదయం బాపట్ల పట్టణం అగ్రహారం లోని ఆయన స్వగృహం లో మృతి చెందారు. ఆయన భౌతిక ఖాయానికి నివాళులు అర్పించిన బాపట్ల శాసనసభ్యులు



మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, బాపట్ల నియోజకవర్గ ఉమ్మడి కూటమీ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ.

## త్రి కోటేశ్వర స్వామిని దర్శించుకున్న గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నరసరావుపేట పేట మండలంలోని కోటప్ప కొండ కొండలోని త్రి కోటేశ్వర స్వామిని దర్శి ఎన్‌డిఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శించుకున్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్‌ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చక స్వాములు తీర్ద ప్రసాదాలను అందచేశారు. వారి వెంట పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ లో సమస్యాత్మక నియోజక వర్గాల్లో కర్ఫ్యూ విధించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఏపీ ప్రభుత్వ సలహాదారు,వైసీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వైసిపి పార్టీ పోలింగ్ ఏజెంట్ లను ఎన్నికల సంఘం నియమాలుకు వ్యతిరే కంగా హింసను ప్రోత్సహించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినందుకు చర్యలు తీసుకో వాలని శ్రీనివాసరావు కోరారు. మాచర్ల, పిఠాపురం, కుప్పం,పులివెందుల, తిరుపతి, చంద్రగిరి,తాడిపత్రిలో పాటు అనేక అత్యంత సమస్యాత్మక నియోజకవర్గాలలో సంఘవిద్రోహ శక్తుల నుండీ ప్రజల రక్షణ కోసం కర్ఫ్యూ విధించాలని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం భట్టిప్రోలు లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల సంఘం ప్రధాన అధి కారి ముకేష్ కుమార్ మీనా కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.దేశ ఎన్నికల చరిత్రలో ఇన్ని వేల మంది యువత మీద కేసులు నమోదు కావడం మొదటి సారని,అసాంఘిక శక్తులు నుండి రాష్ట్రం ను కాపాడే భాధ్యత ప్రస్తుతం ఎన్నికల సంఘం దేనని శ్రీనివాస రావు పేర్కొ న్నారు.హింసే ఆయుధంగా ప్రత్యర్ధులపై దాడులు, హత్యలు చేసే రాజకీయ పార్టీల గుర్తింపును రద్దు చేసి ప్రజాస్వామ్యం ను కాపాడాలని శ్రీనివాస రావు ఎన్నికల సంఘం కు విజ్ఞప్తి చేశారు.మాజీ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ టీఎన్ శేషన్ తరహాలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షణకు ఎన్నికల ప్రక్రియ ను అపహాస్యం చేసే వ్యక్తులు,రాజకీయ పార్టీల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

## శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణం లోని స్థానిక శాఖ గ్రంథాలయం నందు సోమవారం వేసవి విజ్ఞాన శిబిరంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో విద్యార్థులచే కథలు చెప్పిం చడం, పుస్తకములు చదివించడం, పుస్తక సమీక్ష చేయించడం, చదరంగం నేర్పిం చడం, బ్రైన్ గేమ్స్ ఆడించటం జరిగినది. ఈ కార్యక్రమంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించుట జరిగినది. విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించుట జరి గినది. విజేతలకు ఈనెల 6న ముగింపు సభ నందు బహుమతి ప్రదానం జరుగు తుంది. ఈ కార్యక్రమంకు హాజరైన వి ద్యార్థిని విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టి ఫికెట్లు అందజేయటం జరుగుతుందని గ్రేడ్- వన్ గ్రంథపాలకులు జివి శివారెడ్డి తెలిపారు.

## సజ్జలను వెంటనే అరెస్టు చేయాలి: ఖైతేపల్లి షాలెం రాజు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నేత ఖైతేపల్లి షాలెం రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ సజ్జల రామకృష్టారెడ్డి ప్రభుత్వ సలహాదారుగా ఉండి చట్టాన్ని గౌరవి ంచకుండా, ఒక క్రిమినల్ గా వ్యవహరిస్తూ, కౌంటింగ్ ఏజెంట్లను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సము చితం కాదన్నారు ఇటువంటి వ్యాఖ్యలు చేసిన సజ్జలను వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా కు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లో రిగ్గింగ్ ద్వారా అనేక చోట్ల అరాచకం చేసినా వైసిపి గెలుపు కనుచూపు మేరలో ఎక్కడా కనిపించడం లేదని,అందుచేత కౌంటింగ్‌లో బీజేపీ, టీడీపీ, జనసేన కౌంటింగ్ ఏజెంట్ల మీద దాడులకు, వైసిపి ఏజెంట్స్ ను ఉసిగొల్పిన సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ సలహాదారుగా అనర్హుడని షాలేం రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడబడాలంటే సజ్జల లాంటి సంఘ విద్రోహశ క్తులను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సజ్జల అవినీతి పైన హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని షాలెం రాజు పేర్కొన్నారు.ఎన్నికల కౌంటింగ్ కు వెళ్లే పార్టీ ఏజెంట్లు సమన్వయం పాటించి కౌంటింగ్ ప్రక్రియ సక్రమంగా జరిగే విధంగా ఎన్నికల సంఘానికి సహకరించాలని షాలెంరాజు విజ్ఞప్తి చేశారు.

## మండలంలో 144 సెక్షన్

**- సబ్ ఇన్స్పెక్టర్ వైవీ రమణయ్య**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మంగళవారం రోజు ఎన్నికల ఫలితాలు వెలుబడుతున్న సందర్భంగా నేటి నుండి 3వ తేదీ నుం డి 5వ తేది వరకు తాళ్లూరు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉందని ఎస్ఐ వైవి రమణయ్య తెలిపారు. ఎక్కడైనా ఎక్కువ మంది గుమికూడి ఉండటం, టపాసులు కాల్చడం, మద్యం అమ్మటం, మద్యం సేవించటం, అల్లర్లకు పాల్పడడం, గొడవలు చేయడం నేరమని, నిబంధనలు అతిక్రమిం చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వటం జరుగుతుందన్నారు. తాళ్లూరు మండలం ప్రశాంతతకు నిలయమని, తాళ్లూరు మండలంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా మండల, గ్రామ ప్రజలు సహకరించాలని సబ్ ఇన్స్పెక్టర్ వైవీ రమణయ్య తెలిపారు.

## ఎన్నికల ఫలితాలు రీత్యా 144 సెక్షన్ అమలు: ఎస్ఐ ఆంజనేయులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రేపు ఎన్నికల ఫలితాలు వెలుబడుతున్న సందర్భంగా 3వ తేది నుండి 4వ తేది వరకు ముండ్లమూరు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉందని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఎక్కడ గుమికూడి ఉండటం, టపాసులు కాల్చడం, మద్యం అమ్మటం, మద్యం సేవించటం, ఒకరు లేదా ఇద్దరు కంటే ఎక్కువ మంది గుమి కూడిన, అల్లర్లకు పాల్పడిన, గొడవలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ప్రశాంతంగా ఉన్న మండలంలోనూ శాంతిని నెలకొల్పేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.

## వైభవంగా వీరవల్లి చాతుర్య ఓణీల వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా కొండాపురం మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన వీరవల్లి వెంకయ్య, కొండమ్మ కుమారుడు వీరవల్లి వెంకటేశ్వర్లు, పద్మల కుమార్తె చాతుర్య ఓణీల వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఓణీల వేడుకల కార్యక్రమంలో పలువురు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో ఉప్పుగండ్ల తిరుపాలు, ఉప్పుగండ్ల వెంకటలక్షమ్మ, వీరవల్లి వెంకయ్య, వీరవల్లి కొండమ్మ, ఉప్పుగండ్ల రమేష్, ఉప్పుగండ్ల ధనలక్ష్మి, ఓరుగంటి హజరత్, వీరవల్లి కొండయ్య, వీరవల్లి ధనమ్మ, వీరవల్లి రమణ, వీరవల్లి హరిత, ఓరుగంటి మల్లికార్జున, ఓరుగంటి రాజేశ్వరి, ఉప్పుగండ్ల సురేష్, ఉప్పుగండ్ల అంజలి, తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## వర్షంతో చల్లబడిన వాతావరణం

**- పదునెక్కిన భూములు, హర్షంతో రైతులు**

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి వాతావరణం ఒకేసారి చల్లబడి పోవడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ వర్షానికి భూములు దుక్కులు దున్నుకొని రానున్న ఖరీఫ్ సీజన్‌కు ముందు భూముల్లో పెసర, మినుము లాంటి పప్పు ధాన్యపు పంటలు వేసుకునేందుకు ఈ వర్షం రైతుకి ఎంతో మేలు చేకూర్చింది. కాగా వేసవిలోని రోహిణి కార్తెలో ఈ వర్షం వాతావరణం చల్లబడి ప్రజలందరికీ ఆరోగ్యపరంగా మేలు చేకూర్చింది. దీంతోపాటు రానున్న ఖరీఫ్ సీజన్‌కు రైతులంతా ఎరువులు తొలుకోకుండా పచ్చి రొట్ట ఎరువులుగా భూముల్లో పిల్లి పెసర, మినుము, జీలుగులు వంటి పైర్లను రైతులు సాగు చేసుకునే అవకాశం కలవడంతో రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు భూములు దుక్కులు దున్నుకుని సేద్యానికి సమయతమవుతున్నారు. ఇప్పటికే రైతులకు రైతు భరోసా కేంద్రాల నుండి రైతులకు సబ్సిడీపై 50 శాతం తగ్గింపు దారులకు మినుములు, పెసర, పిల్లి పెసర, జీలుగులు వంటి విత్తనాలను రైతులకు ప్రభుత్వం అందజేసేందుకు వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఇటీవల సాగుచేసిన మెట్ట భూముల్లోని పైర్లు జీవం పోసుకున్నాయి. దీంతో రైతాంగం అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్ఎస్‌సి టాపర్స్‌కి అభినందన సభ



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవోపా) వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఎస్ఎస్‌సి టాపర్స్‌కి అభినందన సభ జరిగినది. చీదెళ్ళ లక్ష్మణరావు అధ్యక్షతన అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ ఎస్ఎస్‌సిలో మంచి మార్కులు సాధించిన మీరు జీవితంలో కూడా విజయాన్ని సాధించాలని, సమయాన్ని వృధా చేయకుండా కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చుని, క్లాస్ బుక్స్ ఏ కాకుండా గొప్ప వారి పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం పెరుగుతుందని తెలియజేశారు. సెక్రటరీ జివి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నేర్చుకోవాలని తెలియజేశారు. మార్కాపురం టౌన్‌లో 560 మార్కులు పైగా సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు 28 మందికి స్టడీ చైర్, స్టడీపాడ్, మెమొంటో, మెడల్స్ వారి తల్లి దండ్రులకు శాలువాతో సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సూరే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ పి.కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్‌వి సుబ్బారావు, స్టేట్ కమిటీ మెంబర్ దేవిశెట్టి రాజశేఖర్, వాసవి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ కందెపు రంగయ్య, కార్యవర్గ సభ్యులు ఐవిఎల్ నాగేశ్వరావు, రామ సుబ్బారావు, కేశవరావు, రామకృష్ణ, పిచ్చిరావు, శ్రీనివాసరావు, ఆదినారాయణ శెట్టి, లక్ష్మీనారాయణ, ప్రసాద్‌రావు, మధుసూదన్‌రావు, రామారావు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల లెక్కింపు కార్యక్రమం ఈనెల 4న జరగనున్న సందర్భంగా ఎన్నికల కమిషన్, జిల్లా పోలీస్ ఉన్న స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని దుకాణాలు, హోటల్లు అన్నిటిని మూసి వేయవలసిందిగా త్రిపురాంతకం ఎస్సై సాంబశివయ్య తమ సిబ్బందితో మండల కేంద్రమైన త్రిపురాంతకంలో ప్రతి షాపుకు పోలీసులను పంపి ముందు జాగ్రత్తగా దుకాణాలు మూసి వేయాలని ప్రకటించారు. కాగా మండలంలోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో ఇరుపార్టీలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు ఎస్ఐ సాంబశివయ్య తమ పోలీస్ సిబ్బంది రెడ్యా నాయక్‌తో నోటీసులు జారీ చేసి సంబంధిత వ్యక్తులకు అందజేశారు కాగా పది మంది జన సమూహం గుంపుగా ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాంబశివ హెచ్చరించారు. దీంతో ప్రజలంతా ఎవరి గృహాల్లో వారు ప్రశాంతంగా ఉండాలని ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా శాంతియుత వాతావరణంలో ఉండేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎక్కడ కూడా ర్యాలీలు విజయోత్సవ సభలు నిర్వహించకూడదని ఎస్సై సాంబశివయ్యపై అధికారుల ఆదేశాలను తెలియజేస్తూ మండల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

# శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఎన్నికల లెక్కింపు ఫలితాల దృష్ట్యా ఎన్నికల నిబంధనలు అతిక్రమించరాదని శాంతిభద్ర తలకు ప్రజలు సహకరించాలని కనిగిరి సిఐ వెంకటేశ్వ రరావు, స్థానిక యస్ఐ ప్రేమ్ కుమార్ మండల ప్రజలకు ప్రకటనలో తెలిపారు.సోమవారం మండల కేంద్రమైన సిఎస్ పురం, కొండబోయినపల్లి, డిజిపేట సహ పలుగ్రామాల్లో పోలీసుకవాతు నిర్వహించి శాంతిభద్రతలకు సహకరించాల ని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సిఐ, యస్ఐ మాట్లాడుతూ కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సభలు సమావేశాలు నిర్వహించరాదని గ్రామాల్లో ఘర్షణలకు తావులేకుండా చూడాలని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించరాదని ఊరేగింపులు ర్యాలీలు డీజేలు నిషేదమని ప్రజ లు గుంపులు గుంపులుగా ఉండరాదని కేవలం నలుగురు మాత్రమే ఉండాలని 144సెక్షన్ 30 పోలీసుయాక్ట్ అమలులో ఉన్నట్లు తప్పనిసరి అత్యవసర పనులు ఉంటే బయటకు రావాలని ప్రతిఒక్కరు శాంతిభద్రతలకు పోలీసువారికి సహకరించి ప్రశాంతంగా ఉండాలని చట్టాన్ని అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని యస్ఐ ప్రేమ్ కుమార్ మండల ప్రజలకు తెలిపారు.

# జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ నందు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. సోమవారం సిహెచ్.సుధాకర్‌రావు విద్యార్థులతో గ్రంథాలయంలోని పుస్తకాలతో పుస్తక పఠనం, కథలు చెప్పటం, మెడిటేషన్, పిల్లలకు మ్యాథ్స్ బ్రెయిన్ టీజర్స్, మ్యాథ్స్ లాజిక్ ప్రాబ్లమ్స్ నందు శిక్షణ, మ్యూజికల్ డ్యాన్స్, డ్రాయింగ్ క్లాస్, తాడాసనం, అర్ధచక్రాసనం, త్రికోణాసనం, కోణాసనం, వృక్షాసనం, పద్మాసనాలు, ప్రాణముద్ర, వాయుముద్ర, సూర్యముద్ర, జ్ఞానముద్రలు నేర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మీ, ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, సిహెచ్ సుధాకర్, కాశీ విశ్వనాథ్, యస్.షిర్డీ సాయిరాం, మంచికంటి వేంకటేశ్వర రెడ్డి, దాసరి లక్ష్మీప్రసాద్, టి.రవీంద్ర, టి.శ్రీనివాసరావు,గ్రంథాలయ సిబ్బంది కె. సంపూర్ణమ్మ, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్ బాబు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మృతి తీరని లోటు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణపవరం గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తిమ్మరాజు కృష్ణమూర్తి(90) మృతి గ్రామ స్తులు, పార్టీకి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. కృష్ణమూర్తి బాపట్ల అగ్రహారంలోని తమ స్వగ్రామంలో సోమవారం ఉదయం మృతి చెందారు. పలువురు ఆయ న భౌతికకాయంను సందర్శించి కుమారుడు సుబ్బా రావును, డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి, బంధువులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మోహిద్దీన్‌బేగ్, తోట వెంకటేశ్వరావు, బొమ్మనబోయిన సాంబయ్య, తిమ్మరాజు భార్గవ్, పి.విజయభాస్కర రెడ్డి ,పెను మెత్స బాపిరాజు, ఏ.వెంక టేశ్వర్లు, సనకా శ్రీనివాసరావు, వేణు మాధవ్, గెరా రమేష్, కత్తి దానియేలు, పమిడి భాస్కరరావు, నక్కల వెంకట స్వామి ఉన్నారు.

## నేడు మండలంలో 144 సెక్షన్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మంగళవారం నాడు సారత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడు సందర్భంగా మండలంలో 144 సెక్షన్ విధించినట్లు కనిగిరి సీఐ తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో పోలీస్ బందోబస్తు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు మంగళవారం మండల కేంద్రంలోని అన్ని షాపులు తెరవకూడదని ఎక్కడ ఎవరు నిల పడకూడదు అని వారు హెచ్చరించారు. ఏ పార్టీ వారు కూడా ర్యాలీలు ఊరేగి ంపులు రంగులు చల్లు కోటము ఒకరిపై ఒకరిని రెచ్చగొట్టడం కార్యక్రమాలు చేయకూడదని వారు తెలిపారు. మం డలంలో ప్రశాంతంగా ఉండుటకు 144 సెక్షన్ విధించామని తెలిపారు. ఏ పార్టీ వారైనా ఎలాంటి వాంఛని సంఘటన చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. వీరి వెంట పోలీసులు బందోబస్తు సిబ్బంది ఎస్ఐ బాషా, కనిగిరి ఎస్సై వెలిగండ్ల పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజలకు అవగాహన కల్పించారు.

## దశదినకర్మ కార్యక్రమం హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిశపాడు ఎస్సీ కాలనీలో గోగులమూడి అంజమ్మ దశ దిన కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మె ల్యే వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నేత లు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# నేటితో ఉత్కంఠకు తెర




టంగుటూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గత నెల 13వ తారీకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కొండేపి ఎస్సి నియోజకవర్గం నుండి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఆదిమూలపు సురేష్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పోటీ చేయగా వారు ఇరువురి జాతకాలు నేటి మధ్యాహ్నాంకి తెలిసే అవకాశం ఉండటంతో నేటితో ఉత్కంఠకు తెర పడిపోతుంది. కొండేపి ఎస్సి నియోజకవర్గం నుండి ఇంతవరకు వైకాపా తరఫున పోటీ చేసిన జూపూడి ప్రభాకరరావు, డాక్టర్ మాదాసి వెంకయ్య ఓటమిపాలయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపాగాలి బలంగా వీచినప్పటికీ కొండేపిలో మాత్రం సైకిల్ స్పీడ్‌కు రెండు దఫాలు ఫ్యాను మూగబోయింది. ఈ నేపథ్యంలో కొండేపి సీటు మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సీఎం జగన్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న వరికూటి అశోక్ బాబును వేమూరుకి మార్చి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఓటమి ఎరగని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండేపి ఎస్సి నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. తాను కొండేపికి వెళ్ళనని, అక్కడ గ్రూపుల వలన రెండు సార్లు పార్టీ ఓటమిపాలైందని తనకు ఎర్రగొండపాలెం సీట్ కావాలని సీఎం జగన్‌కు మంత్రి ఆదిమూలం సురేష్ కుటుంబ సభ్యులు పదే పదే చెప్పినప్పటికీ సీఎం జగన్ మాత్రం పట్టుబట్టి మంత్రి సురేష్‌ను కొండేపికి పంపించి ఎట్టి పరిస్థితుల్లోనూ కొండేపిలో వైకాపా గెలిచి తీరాలని ఆదేశాలు ఇచ్చారు. మంత్రి సురేష్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత కొండేపి నియోజకవర్గంలోని 6 మండలాల్లోని నాయకులు గ్రూపులను పక్కనపెట్టి పార్టీ విజయం కోసం పని చేస్తున్నట్లు నటించి, ఓటింగ్ సమయంలో నగదు పంపిణీలో అవకతవకలు జరిగినట్లు పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ 1000 ఓట్లతోనైనా మంత్రి సురేష్ గెలవడం ఖాయం అని నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. ఇంతవరకు ఓటుమెరిగిన మంత్రి సురేష్ కొండేపిలో రాజకీయం చూసిన తర్వాత గతంలో కంటే భిన్నంగా ఎన్నికలను ఎదుర్కొన్నారు. ఈసారి నియోజకవర్గంలో జగనన్న సంక్షేమ పథకాలు పొందుకున్న లబ్ధిదారులు ఫ్యాన్ స్విచ్ ఏసి మంత్రి సురేష్ ని గెలిపిస్తారో, లేదా కొండేపి గ్రూపు రాజకీయాలు వాళ్ల నా మరొకసారి ఫ్యాను తిరగకుండా అలాగే కొనసాగుతుందో నేటి మధ్యాహ్నాం ఎన్నికల ఫలితాలలో తెలిసిపోతుంది. మరోపక్క టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి నాలుగవసారి కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయటం విశేషం. మొదటిసారి ఓటు పొందిన ఎమ్మెల్యే డాక్టర్ స్వామి గత దశాబ్ద కాలంగా కొండేపిలో ఎదురులేకుండా విజయాన్ని కైవసం చేసుకుని టిడిపి అధినేత చంద్రబాబు దృష్టిని ఆకర్షించారు. గత ఎన్నికలలో రాష్ట్రంలో 28 మంది ఎస్సీ ఎమ్మెల్యేలు గెలవుగా అందులో టిడిపి తరఫున రాష్ట్రస్థాయిలో ఒకే ఒక టిడిపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి గెలవటం చరిత్ర సృష్టించింది. అందుకు తగ్గట్టుగా టిడిపి అధినేత చంద్రబాబు స్వామిని ప్రోత్సహించి, శాసనసభలో తగిన గౌరవ ప్రధాన పదవి ఇచ్చి, గౌరవించి, కొన్ని సందర్భాలలో స్వామి నా తమ్ముడని పేర్కొవటం మరుపు రాని విషయం. ఎమ్మెల్యే డాక్టర్ స్వామి కొండేపి ఎమ్మెల్యేగా మూడోసారి ముచ్చటగా గెలిచే అవకాశం ఉందని 15000 మెజార్టీ రావడం ఖాయమని పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే స్వామి గెలిచి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎమ్మెల్యే స్వామికి మంత్రి పదవి రావడం నూటికి నూరు శాతం ఖాయమని కార్యకర్తలు తమ మదిలోని ఆనందాన్ని వెల్ల వేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి గెలుపుకు ప్రధాన కారణం దామచర్ల కుటుంబం సంపూర్ణ మద్దతుతో పాటు, దామచర్ల సత్య స్వామి గెలుపు తన గెలుపుగా భావించి నియోజకవర్గంలో ఎనలేని కృషి చేశారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ స్వామికి గత మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవము, ప్రతి నాయకుడు కార్యకర్తలతో నేరుగా పరిచయాలు ఉండటంతో పాటు, స్థానికుడు కావడంతో ఎమ్మెల్యే డాక్టర్ స్వామికి కలిసి వచ్చిన అవకాశం. దానితో పాటు ఎమ్మెల్యే డాక్టర్ స్వామి సామాజిక వర్గానికి చెందిన వారు పార్టీలకతీతంగా ఎమ్మెల్యే డాక్టర్ స్వామికి క్రాస్ ఓటింగ్ వేసినట్లు సమాచారం. మరోపక్క ఎంఆర్పిఎస్ స్వామి విజయానికి తమ వంతు మద్దతు ప్రకటించింది. వైకాపా టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు వారి వారి గెలుపుపై ధీమాగా ఉన్నారు. నేటి మధ్యాహ్నాం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సురేష్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ స్వామి భవితవ్యం నేటితో తేలనుంది. కొండేపి లో వైకాపా గెలిచి చరిత్ర సృష్టిస్తుందో, లేదా గతంలో లాంటి ఫలితాలను మళ్లీ పునరావృతం అవుతుందో చూడాలి. ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ముచ్చటగా మూడోసారి గెలిచి కొండేపి గడ్డ స్వామి అడ్డాగా మార్చి కేతనం ఎగరవేసి తనకు తనే సాటిగా నిరూపించుకుంటారో మధ్యాహ్నా వరకు వేచి చూడాల్సిందే.



## జగన్ ముఖ్యమంత్రి కావాలని మోకాళ్ళ ప్రార్థన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని సి.బి.జడ్ చర్చి లో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య వికలాంగులతో కలిసి మోకాళ్ళతో నడిచి దైవజనులతో ప్రార్ధనలు నిర్వహించి 2024 జూన్ 4 న జరిగే ఎలక్షన్ కౌంటింగ్ లో మళ్ళీ జగనన్న భారీగా విజయం సాధించి రెండోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేఖరులతో మాట్లాడుతూ మళ్ళీ జగనన్న సిఎం అయితేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు నిరుద్యోగులకు ఉపాధి జగనన్నతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే బాపట్లలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, 100 ఎకరాలలో మంచి నీటి చెరువు, సూర్యలంక బీచ్ అభివృద్ధి తదితర పనులు వేగవంతం కావాలంటే మళ్ళీ మూడోసారి ఎమ్మెల్యేగా కోన రఘుపతి కావాలని, రెండోసారి బాపట్ల ఎంపీగా నందిగం సురేష్ బాపట్ల పార్లమెంట్ అభివృద్ధికి ఎంతో అవసరమని వీరిరువురు భారీ మెజారిటీతో గెలుపొందటానికి దేవుడి ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని చల్లా రామయ్య ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుంజి ఏడుకొండలు, మల్లెల మౌనిక, మద్దిబోయిన శ్రీనివాసరావు,కత్తి లక్ష్మీ, అక్కల కృష్ణారెడ్డి, మొద్దు నాగేంద్రమ్మ, కనపర్తి మణెమ్మ, పులిపాటి సౌజన్న, కుక్కల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ




బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ నిమిత్తం బాపట్ల పట్టణంలో, కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.జిల్లాలో 144 సెక్షన్ నిన్నటి నుండి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు అమలులో ఉంటుంది.వ్యాపార సముదాయాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు తెరవడానికి అనుమతి లేదు.5 డ్రోన్ లతో సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా,కౌంటింగ్ కేంద్రాలు పరిసర ప్రాంతాలలో 600 మంది పోలీస్, కేంద్ర బలగాలతో పటిష్టమైన 3 అంచల భద్రత,1500 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాము.విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి అనుమతిలేదు. ప్రజలు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలి అని తెలియజేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు జిల్లా ప్రజలు, వివిధ పార్టీ కార్యకర్తలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్, బాపట్ల డిఎస్పీ సిహెచ్. మురళీకృష్ణ, ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పువ్వాడికి పెళ్లిరోజు శుభాకాంక్షలు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో పేరెన్నిక గల నాయకులు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలువురు నేతలు శతమానం భవతి అంటూ పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పెళ్లిరోజు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, కనిగిరి టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని పలువురు టిడిపి నేతలు, అభిమానులు, బంధుమిత్రులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,58,919లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.2,58,919లు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్లు ద్వారా రూ.82,180లు, లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా రూ.45,000లు, శాశ్వత అన్నదాన పథకానికి రూ.1,26,223లు, శాశ్వత అభిషేకం పూజలకు రూ.5,516లు, శాశ్వత అన్నదాన పథకానికి కడపజిల్లా పొద్దుటూరు మెంతెం వెంకటకృష్ణారెడ్డి, సుబ్బమ్మ దంపతులు రూ.20,016లు అందజేసినట్లు ఇఓ నరసింహాబాబు తెలిపారు.

## శింగరకొండలో లక్ష్మి దంపతులు పూజలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ప్రసిద్ధ పుణ్య క్షేత్ర మైన శింగరకొండలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం దర్శి టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూజలు నిర్వహించారు.

# కాపుల సమస్యలు పరిష్కరించాలి

టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం



మార్కాపురం, మేజర్‌న్యూస్: కాపులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కాపు సంఘం నాయకులు, నారాయణ విద్యాసంస్థల అధినేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణ ను నెల్లూరులోని ఆయన కార్యాలయంలో కలిసిన గ్రేటర్ రాయలసీమ కాపు సంఘం నాయకులు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బి.జె.పి. కూటమి అభ్యర్ధుల విజయం కోసం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి బలిజ సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు కృషిచేసారు. అధికార పార్టీ దౌర్జన్యాలు, దాడులు, అక్రమ పోలీస్ కేసులు. చట్టవిరుద్ధంగా భూములు, ఆస్తుల స్వాధీనం తదితర అనేక సమస్యలు, ఇబ్బందులకు గడచిన 5 సంవత్సరాల కాలంలో బలిజ సామాజిక వర్గం గురైనది. అనేక మంది బలిజ ఉద్యోగులు, వృత్తి నిపుణులు, వ్యాపారులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురైయ్యారు. అయినప్పటికీ, ఆత్మ విశ్వాసం- ధైర్యంతో రాష్ట్రంలో రాజకీయ మార్పు కోసం బలిజ సామాజిక వర్గం గట్టిగా నిలబడింది.శ్రీ పొంగూరు నారాయణ రాజకీయంగా ముందుకు సాగేందుకు బలిజ సామాజిక వర్గం పూర్తి మద్దతు తెలుపుతోంది. గతంలో అనేక దశాబ్దాలపాటు కులధృవీకరణ పత్రాలు కలిగి బి.సి రిజర్వేషన్ పొందిన గాజుల బలిజ, పెరిక బలిజ, ఈడిగ బలిజ, వాడ బలిజలకు కుల ధృవీక కాలము తిరిగి జారీ చేసి రిజర్వేషన్ వర్తింప చేయాలి. వివిధ హస్టల్స్, గురుకుల ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, స్టడీ సర్కిల్స్‌లో బలిజ విద్యార్థినీ, విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలి. యువతకు స్వయం ఉపాధి అవకాశాలకోసం రుణాలు ఇవ్వాలి. కాపు భవను (బలిజ భవన్) సత్వరం పూర్తి చేసి వాటి నిర్వహణకు కులస్థులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో శాసనాల వీరబ్రహ్మం, ప్రముఖ హైకోర్టు న్యాయవాది శివప్రసాద్, వరదరాజులు, తులసిరామ్, వి.కే.విశ్వనాథ్, ఓ.యం.రాందాస్ పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ: జిజిహెచ్ సూపరింటెండెంట్ సావిత్రి




మార్కాపురం, మేజర్‌న్యూస్: అప్రమత్తత వలననే ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చని మార్కాపురం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సావిత్రి అన్నారు. సోమవారం జిజిహెచ్లో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ (ఏపిసాక్స్), డాప్కు ఆధ్వర్యంలో జిల్లా గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ నందు గల ఏఆర్ కేంద్రంలో ఇండెక్స్ టెస్టింగ్ హెల్పింగ్ డెస్కును సోమవారం జిజిహెచ్ సూపరింటెండెంట్ పి సావిత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్థుల జీవిత భాగస్వాములకు వారి పిల్లలకు హెచ్ఐవి పరీక్షలు, ఏఆర్టి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని హెచ్ఐవి వ్యాధిగ్రస్థులు వినియోగించుకోవాలని సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, సి.సాయికిరణ్ రెడ్డిలు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధికి గురై మందులు వాడుతున్నవారి జీవిత భాగస్వాములను, వారి పిల్లల హెచ్ఐవి స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగా హెచ్ఐవి బాధితులకు సమయం, శ్రమను తగ్గించేందుకు ఏఆరి కేంద్రంలోనే ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించే ఇండెక్స్ టెస్టింగ్ డెస్క్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ రామచంద్రరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎఆరి కౌన్సిలర్లు ఎం.పోతురాజు, ఎం.రామారావు, కె.మహాలక్ష్మి, రాజు, పి.లక్ష్మీరెడ్డి, మహేశ్వరీ, లక్ష్మీదేవీ, డేటా మేనేజర్లు శ్రీనివాసులు, ఎన్.మురళీ, విహాన్ ఓఆర్ డబ్ల్యు చంద్రావతి, వైఆర్ కేర్ లక్ష్మి, సిహెచ్ఎస్ నరేష్, షేరిండియా డేటా ఆపరేటర్ ఎం.వెంకటేశ్వర్లు, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు 144 సెక్షన్ అమలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నేడు జరుగు ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు ఉన్నందున ప్రజలు సహకరించాలనీ డి.ఎస్.పి, సిఐ సోమయ్య అని అన్నారుగిద్దలూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో మార్కాపురం డిఎస్పీ బాలసుందర్రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణము నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పట్టణం నందు 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడ గుమిగుడి ఉండరాదు. గిద్దలూరు పట్టణం అంతా సీసీ కెమెరా నిఘాలో ఉన్నది. 3వ తేదీ రాత్రి నుండి 4 వ తేదీ రాత్రి వరకు గిద్దలూరు పట్టణంలో రెస్టారెంట్లు కానీ, హోటల్స్ కానీ లాడ్జీలు అన్ని మూసి వేయవలెను. పట్టణం నందు ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ, సంబరాలు కాని చేయరాదు. లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదు. ఈ నెల 6వ తేదీ వరకు ఎటువంటి ఉత్సవాలు కానీ సంబరాలు కాని చేయుటకు అనుమతి లేదు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదుని అర్బన్ సీఐ తెలిపారు.

# యర్రా మహేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి మేజర్‌న్యూస్: మండలంలోని గోపాలపురం గ్రామ మాజీ సర్పంచ్ యర్రా రాఘవయ్య కుమారుడు యర్రా మహేష్ ఇటీవల కిడ్నీ మార్పిడి చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం వారి స్వగృహానికి వెళ్ళి మహేష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి వాకబు చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# నేడు పుట్ట వారి పాలెం నుండి నరసరావుపేట వెళ్ళు వాహనాల మళ్లింపు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: ఈనెల నాలుగవ తేదీన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట దగ్గరలోని పెట్లూరి వారి పాలెం దగ్గర కల జేఎన్టీయూ కళాశాలలో పల్నాడు జిల్లాకు సంబంధించి పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతు న్నందున గడచిన ఎన్నికలలో జీడిగిన అవాంఛనీయ సంఘటనలను దృష్టి లో ఉంచుకొని పుట్ట వారిపాలెం అడ్డరోడ్డు నుండి నరసరావుపేట కు ఎటువంటి వాహనాలకు ద్విచక్ర వాహనాలకు కూడా అనుమతించడం లేదని సంతమాగులూరు సిఐ నరసింహారావు తెలిపారు సంతమాగులూరు మండలం పరిధిలోని వాహన చోదకులు ఈ మార్పును గమనించి పోలీసుశాఖ వారికి సహకరించవల సిందిగా ఆయన కోరారు.

# కవింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలో అన్ని గ్రామాలలో 144వ సెక్షన్ అమల్లో ఉన్నదని మంగళవారం ఎన్నికల లెక్కింపు ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో గ్రామాలలో ఇటువంటి సభలు సమావేశాలు ఊరేగింపులు నిర్వహించరాదని స్థానిక సీఐ నరసింహారావు ఎస్సై సురేష్ తెలిపారు మండలంలోని మిన్నికల్లు తంగేడు మళ్ళీ చవిటి పాలెం గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ మంగళవారం జరుగుతున్నం దున ప్రశాంత వాతావరణకి అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కవింపు చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.


# భైరవకోనలో ఉగ్ర పూజలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సోమవారం ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డికి కుమారుడు జయసింహారెడ్డికి మండల టిడిపి నాయకులు ఘనస్వాగతం పలుకగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకు మార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అర్చకులు వేదమంత్రాలతో దేవస్థానం శేషవస్త్రములతో ఉగ్రనరసింహారెడ్డిని పలువురిని సత్కరించి ఆశీర్వదించారు. డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, జయసింహారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, టీడీపీ, జనసేన, బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

# గుర్రప్ప డెక్క, పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిన త్రవ్వకాలవ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని మురుగునీటిని ఊరు బయటకు చేరవేసే త్రవ్వకాలవలో గుర్రప్ప డెక్క, పిచ్చి మొక్కలు, పేరుకుపోయి మరింత అధ్వాన్నంగా మారి మురుగునీరు బయటికి వెళ్లలే కుండా తయారైయిందని పరిసర గృహాల వారు, వ్యాపారస్తులు అంటు న్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఈ వేసవి కాలం అయిపో వస్తున్న తరుణంలో మురుగు కాలువలో గుర్రప్ప డెక్క, పిచ్చిగడ్డి, ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు తొలగించెందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సైకిల్ వాడండి పర్యావరణం కాపాడండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు తేళ్ల అరుణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై సైకిల్ వాడటం ఈరోజు అత్యవసరమని, అంతేకాకుండా శారీరిక దారుఢ్యానికి అది వ్యాయామం గా పనికి వస్తుందని ఈ విషయంలో ప్రజలందరూ చైతన్యవంతులు కావాలి అని కోరారు. 'సైకిల్ వాడండి పర్యా వరణం కాపాడండి' అనే నినాదంతో ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సంస్థ కోశాధికారి బీరం అరుణ, శక్తి సదన్ నిర్వహకులు కే.శాంతి లత, సిహెచ్ కనకదుర్గ, వంటేరు మలాన్, సుభాషిణి, జీలకర్ర అఖిల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమన్వయం పాటించి, పోలీసులకు సహకరించండి

- డి.ఎస్.పి బాలసుందర్రావు




మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సబ్ డివిజన్ పరి ధిలోని ప్రజలు వ్యాపా రస్తులు వివిధ పార్టీల శ్రేణులు రేపు జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటు వంటి అల్లర్లకు గొడవలకు తావు లేకుండా ఉండేందుకు స్వచ్ఛందంగా నేడు నిర్వహించుకోనున్న పనులను ఒక్క రోజు వాయిదా వేసుకోవాలని మార్కాపురం డి.ఎస్.పి బాలసుందర్రావు సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ బందోబస్తు విస్తృతంగా చేపట్టడం జరిగిందని, అలాగే మొబైల్ వాహనాలు, డ్రోన్ కెమెరాలతో సబ్ డివిజన్ పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా పోలీస్ వారికి వ్యతిరేకంగా ప్రవర్తిం చినచో అట్టివారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతో పాటు క్రీడ లలో రాణించాలని గ్రంధా పాలకురాలు విజయకుమారి అన్నారు. దరిశి శాఖా గ్రంధాలయం నందు సోమ వారం వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఎం.ఏడుకొండలు మాథ్స్ ఫండమెంటల్స్ గురించి వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పటం చెప్పించడం, డ్యాన్స్, పాటలు పాడించడం, ఖోఖో ఆటలు ఆడించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొత్తం 27 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో అభిషేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్. పురం పట్టణంలోని చరిత్ర కలి గిన అతిపురాతన శివాలయం శ్రీకామాక్షి సమేత చంద్రమౌ ళీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేకంగా అబి. షేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వ ర్యంలో చంద్రమౌళీ శ్వరస్వామికి పంచామృత అభిషేకం కామాక్షి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం సహా పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బాపట్ల పట్టణం అష్టదిగ్బంధం







బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బాపట్ల జిల్లా కేంద్రం బాపట్ల పట్టణం లో బాపట్ల పార్లమెంట్, జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నగర సమీపంలోని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నేడు జరగనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేశారు. శివారు ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. 3 వ తేదీ సాయంత్రం నుంచి 4 వ తేదీ రాత్రి వరకూ భోజన హెూటళ్లు, దుకాణాలు మూసివేయాలని, లాడ్జిలు, కల్యాణ మండపాల్లో కొత్త వ్యక్తులు ఎవ్వరూ ఉండకూడదని ఆదేశించారు.

# నీతి నిజాయితీలకు మారుపేరు యేసు రత్నం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నీతి నిజాయతీలకు మారు పేరు మున్నంగి యేసు రత్నం అని, గత నలబై ఐదు సంవత్సరాలు పోస్టల్ శాఖ పనిచేసి ప్రజలకు సేవ చేసిన వారి మన్నలు పొందిన వ్యక్తి యేసు రత్నం అని యం.ఓక్. శ్రీనివాసులు అన్నారు. ముండ్లమూరులోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో యేసు రత్నం పదవి విరమణ సన్మాన సభ బి.పి.యం అమర వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా యంఓ శ్రీనివాసులు మాట్లాడుతూ యేసు రత్నం గత నలబై ఐదు సంవత్సరాలు నుండి ఎ.బి.పి.యంగా పని చేస్తూ ప్రజలు మన్నలు పొందరని అన్నారు. ఎండనక, వాన అనక సరైన రోడ్డు మార్గం లేక పోయిన పోలవరం, శంకరపురం గ్రామంలోని ప్రజలు ఉత్తరలు అందచేస్తూ ప్రజలు మన్ననలు పొందరని అన్నారు. ఆయన పదవి విరమణ బాధాకరం అయిన ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు అన్నారు. యేసు రత్నం ఆయన భార్య కాంతమ్మను పోస్టు సిబ్బంది పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. యేసు రత్నం ప్రజా జీవితం ప్రశాంతం గా గడపాలని, వారి కుటుంబ సభ్యులు ఉన్నత శిఖరాలని అధిరోహించాలని పోస్టు సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు ఎస్ఓ పరిధిలోని డి.యం.లు, ఎ.పి.యంలు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# నేడు 144 సెక్షన్ అమలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పట్టణమునందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణం నందు 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడ గుమిగుడి ఉండరాదు. గిద్దలూరు పట్టణం అంతా సీసీ కెమెరా నిఘాలో ఉన్నది. 3వ తేదీ రాత్రి నుండి 4 వ తేదీ రాత్రి వరకు గిద్దలూరు పట్టణంలో రెస్టారెంట్లు కానీ, హెూటల్స్ కానీ, లాడ్జీలు అన్ని మూసి వేయవలెను. పట్టణం నందు ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ, సంబరాలు కాని చేయరాదు. లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తు లు ఉండరాదు. ఈనెల 6వ తేదీ వరకు ఎటువంటి ఉత్స వాలు కానీ సంబరాలు కాని చేయుటకు పర్మిషన్ లేదు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ బాణా సంచాలు కాల్చడం కానీ చేయరాదు. ఎవరైనా ఈ పోలీస్ వారి ఉత్తర్వులు పాటించనట్లయితే వారిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకొని రౌడీషీట్స్ ఓపెన్ చేయబడునని గిద్దలూరు సీఐ వీర సోమయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజాస్వామ్యం స్ఫూర్తితో ఫలితాలు ఆహ్వానించి స్వీకరించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 2024 ఎన్నికల ఫలితాల అనంతరం ఎవరు గెలిచినా ఎవరు ఓడిన ప్రజాస్వామ్యం గెలవాలి ప్రజల్లో చైతన్యం పెరగాలని ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బాపట్ల ఎన్జీవో హెూం లో ఊరూరా జన విజ్ఞానం ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యక్రమానికి బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవి బ్రహ్మం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు అనంతరం కేంద్ర రాష్ట్రాలలో ఏ ప్రభుత్వాలు ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భారతదేశం పునర్నిర్మాణం జరగాలని కోరారు. ఊరూరా ప్రజాస్వామిక చైతన్యం పెరగాలన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ప్రజలు శాంతిగా ఉండాలి ప్రజాస్వామ్య స్ఫూర్తి తో ఫలితాలు ఆహ్వానించి స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా మంచి ప్రభుత్వాలు ఏర్పడాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ సందర్భంగా అభ్యుదయ సినీ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది కామేపల్లి కృషి బాబు, శంకర్, బాల కోటేశ్వరావు, ప్రసన్నాంజనేయులు, ఎస్ కే సుభాని, రణదేవదాస్ గాయకులు ఉషారాణి, శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోనలో వైసీపీ అభ్యర్థి దద్దాల ప్రత్యేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో సోమవారం ఉదయం కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, మంజుభార్గవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీ త్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి అధ్వర్యంలో దేవస్థానం అర్చకబృందం దద్దాలనారాయణ మంజుభార్గవి దంపతులను పూలమాలలు దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దద్దాల వెంట దేవస్థానం చైర్మన్ సిద్దు రమణారెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్, గంధం వెంకటాద్రి, బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, పలువురు నాయకులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కర్లపాలెం మండలం చింతాయపాలెం నడుము పాలెంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామికి సోమవారం సోమరౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 3500 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ ,దాలవాయి సుబ్రహ్మణ్యం, రాగం సదాశివరావు, అమ్మినాయుడు ,బండారు హుస్సేన్ రావు ,పాలకాయల వీరంజనేయులు ,ఎంపీటీసీ రాతంశెట్టి లక్ష్మణ్ ,మెండు సాయి కిరణ్ ,రాతంశెట్టి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

- సిఐ సుబ్బారావు



దొనకొండ, మేజర్‌న్యూస్: రేపు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని త్రిపురాంతకం సిఐ సుబ్బారావు హెచ్చరించారు. దొనకొండ మండలం లోని గంగదేవిపల్లి దొండపాడు ఇండ్లచెరువు గ్రామాల్లో రూట్ మార్చ్ నిర్వహి ంచారు. జూన్ 5వ తేదీ వరకు 144 సెక్షన్ 30 యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు వానసంచా విజయోత్సవ ర్యాలీలు బాణాసంచాలు కాల్చరాదు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలా పాలలో పాల్గొనరాదు. అట్లపాల్గొన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఘర్షణలకు తావు లేకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొనకొండ ఎస్ఐ ఎల్.సంపత్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎస్‌సీ, బ్యాంక్ ఎగ్జామ్ స్పెషల్

# ఆర్థిక గణాంకశాస్త్రము

## ప్రాథమిక అంశాలు

(గత వారం తరువాయి...)

**మంచి గణాంక ప్రమాణ లక్షణాలు :**

- సాధారణంగా ఉండాలి.
- వివరనాంశాలు స్పష్టంగా ఉండాలి.
- శోధనా ఉద్దేశానికి, పరిధికి తగిన విధంగా ఉండాలి.
- ఫలితాల గణనలో నిర్దిష్టంగా ఉండాలి.
- గణాంక ప్రమాణముసాధించుటకు వీలుగా ఉండాలి.
- గణాంక ప్రమాణము నిలకడగా ఉండాలి.
- సజాతీయంగా ఉండాలి.
- గణాంక ప్రమాణం స్వతంత్రంగా వివరణ కలిగి ఉండాలి.

**ప్రాథమిక దత్తాంశం సేకరణ పద్ధతులు :**

- ఈ పద్ధతిని ప్రధాన దత్తాంశం అని అంటారు. విచారణకు ఇది ముడిపదార్థం లాంటిది.
- ప్రత్యక్ష వ్యక్తిగతశోధన (Direct Personal Investigation)
- పరోక్ష మౌఖికశోధన (Indirect Oral Investigation)
- విలేకరుల ద్వారా సేకరణ (Investigation through corespondents)
- షెడ్యూళ్ళు (Schedules)
- ప్రశ్నావళి (Questionnaire)
- తంతిద్వారా సమాచార సేకరణ (Telephone Enquiries)

**మంచి ప్రశ్నావళికి గల లక్షణాలు :**

- వీలైనన్ని తక్కువ ప్రశ్నలుండాలి.
- ప్రశ్నలు స్పష్టంగా ఉండాలి.
- ప్రశ్నలు క్రమంగా పద్ధతిగా ఉండాలి.
- సరైన పదజాలంతో ఉండాలి.
- జవాబులు వ్రాయగలిగినట్లు ఉండాలి.
- హేతుబద్ధ జవాబుగల ప్రశ్నలుండాలి.
- వ్యక్తిగత విషయాలకు దూరంగా ఉండాలి.
- కొన్ని ప్రశ్నలు మాత్రమే ఉండాలి.
- ప్రశ్నా నియమావళి బాగా ఉండాలి.
- ప్రశ్నలు పూర్తి చేయుటకు సూచనలుండాలి.

**ద్వితీయ దత్తాంశము వాడుటలో గల జాగ్రత్తలు :**

- అసలు దత్తాంశమును సేకరించుటలో గల ఉద్దేశ్యం. ప్రస్తుత శోధనకు, ఉద్దేశానికి, పరిధికి తగిన విధంగా ఉండేటట్లు చూసుకోవాలి.
- గణాంకాలు సేకరించిన ప్రదేశాలు వివరణ.
- దత్తాంశ సేకరణలో గణాంక ప్రమాణ నిర్వచనం.
- గణకులకు తెలిపిన సూచనలు వివరాలు.
- అసలు దత్తాంశాన్ని సేకరించిన పద్ధతి.
- అసలు దత్తాంశములో సాధించిన విలువలు
- ప్రాథమిక దత్తాంశ సామర్థ్యమును పరిశీలించుట.

**ప్రతిచయన పద్ధతి యొక్క ప్రయోజనాలు :**

- తక్కువ వ్యవధి
- తక్కువ ఖర్చు
- ఎక్కువ సమాచారం సేకరించుట
- నమ్మదగిన ఫలితాలు
- ఎక్కువ శాస్త్రీయంగా ఉండుట.
- కొన్ని సందర్భాలలో ఇది ఏకైక పద్ధతి

**ప్రశ్నావళికి, షెడ్యూల్‌కి గల తేడాలు :**

**ప్రశ్నావళి**

- దీనిని పోస్ట్‌ద్వారా పంపడం జరుగుతుంది.
- దీనిలో ప్రశ్నలకు సమాధానాలు రెస్పాండెట్లు చేత మాత్రమే రికార్డు చేయబడతాయి.
- దత్తాంశ సేకరణలో ఇది పరోక్ష పద్ధతి అవుతుంది.
- తక్కువ వ్యయముతో ఈ పద్ధతిలో సమాచారము సేకరించవచ్చు.
- విస్తృత ప్రాంతాల నుండి దత్తాంశాన్ని సేకరించినపుడు ఈ పద్ధతిని పాటిస్తారు.
- ప్రశ్నావళి అందజేయువారు విద్యావంతులైతే ఈ పద్ధతి బాగా అనుకూలంగా ఉంటుంది.

**షెడ్యూలు**

- దీనిని పరిగణకుల సహాయంతో పంపడం జరుగుతుంది.
- దీనిని అనుభవం గల గణకులు నింపుతారు
- దత్తాంశ సేకరణలో ఇది పూర్తిగా ప్రత్యక్ష పద్ధతి అవుతుంది.
- ఈ పద్ధతిలో సమాచార సేకరణకి ఎక్కువ వ్యయం అవుతుంది.
- పరిమితమైన భౌగోళిక ప్రాంతాన్ని మాత్రమే ఆవృతము చేయవలసినపుడు షెడ్యూల్ పద్ధతి సరైనది అవుతుంది.
- షెడ్యూల్ ఇచ్చేవారు విద్యావంతులైనా కాకపోయినా ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు.

**వర్గీకరణ ఉద్దేశాలు :**

- పెద్ద పరిమాణంలో గల దత్తాంశమును సంక్షిప్తం చేయడం.
- దత్తాంశానికి గల సంక్లిష్ట గుణమును తొలగించి బోధించడానికి సులభం చేయడం.
- అవసరమైన వివరాలు సరైన పద్ధతిలో అమర్చడం.
- సమరూపాలను, అసమరూపాలను వాటికి గల గుణగణాల ద్వారా వేరు చేయడం.



## గణాంక శోధన రకాలు...

- వాస్తవాలను కనుక్కోవచ్చును.
- తులనాత్మక పరిశీలనలకు నిర్ణయాలు తీసుకోవచ్చు.
- తగినరూపంలో దత్తాంశమును సంక్షిప్తం చేసి సమర్పించవచ్చును.
- అంశాలను సులభంగా అద్యయనం చేయుటకు, క్రమంగా అమర్చుటకు.
- దత్తాంశములో ఉన్న చాలా ముఖ్యమైన విషయాలను గుర్తించడం

**దత్తాంశ వర్గీకరణ సూత్రాలు :**

- వర్గీకరణ సమగ్రమైనదిగా ఉండాలి.
- వర్గీకరణ పరస్పరం ప్రత్యేకంగా ఉండాలి.
- వర్గీకరణలో ఒకక్రమం ఉండాలి.
- వర్గీకరణ విచారణ అవసరాలకు అనుకూలంగా ఉండాలి.
- వర్గీకరణ వివరించుటకు అనుకూలంగా ఉండాలి.
- వర్గీకరణ అంశాలు సజాతీయతను అనుసరించి ఉండాలి.

**వర్గీకరణ యందుగల పద్ధతులు :**

- గుణాత్మక వర్గీకరణ
- సాధారణ వర్గీకరణ
- బహుళ వర్గీకరణ
- పరిమాణాత్మక వర్గీకరణ
- భౌగోళిక వర్గీకరణ
- కాలానుగుణమైన వర్గీకరణ

**దత్తాంశ శ్రేణుల రకాలు :**

- సాధారణ శ్రేణులు
- కాల శ్రేణులు
- స్థల ఆధార శ్రేణులు
- షరతుల ఆధారంగా శ్రేణులు
- పౌనఃపున్య విభాజన శ్రేణులు
- వ్యక్తిగత శ్రేణులు
- వర్గీకరణ శ్రేణులు
- విచ్ఛిన్న శ్రేణులు
- అవిచ్ఛిన్న శ్రేణులు

**పట్టీకరణ ముఖ్య ఉద్దేశాలు :**

- దత్తాంశమును సూక్ష్మీకరించుట
- దత్తాంశమును పోల్చుట
- దత్తాంశమును గుర్తించుట
- గణాంక ప్రక్రియను సులభము చేయుట
- చలరాశుల ప్రవృత్తిని పెంచుట
- తక్కువ స్థలములో అమర్చుట
- ఎక్కువ సమాచారమును ఇచ్చుట

**పట్టీలోని అంశాలు :**

- పట్టీ నెంబరు
- పట్టీ పేరు
- శీర్షిక అమరిక
- స్టబ్స్ విధానము
- అంశాల బోగట్టానిచ్చే భాగం

**ముఖ్య సూచనలు**

- పాదసూచిక
- దత్తాంశ మూలము

**దత్తాంశంను పట్టీలో ఎలా అమర్చాలి?**

- పేజీ పరిమాణానికి సరిపోయేట్లు పట్టీ వ్రాయవలెను.
- పట్టీలో శీర్షికలను స్టబ్స్‌ను ఒక క్రమపద్ధతిలో అమర్చాలి.
- ఆకారక్రమము, కాలక్రమానుసారపద్ధతి, బౌగోళిక పద్ధతి, గుణాత్మక పద్ధతి, పరిమాణాత్మక పద్ధతి
- దత్తాంశ గణన ప్రమాణము స్పష్టముగా నిర్వచించి పట్టీలో రాయాలి.
- అంకెలను దగ్గర సున్నాకు సవరించాలి.
- పట్టీని ఎక్కువ విషయాలతో నింపరాదు.
- దత్తాంశము వర్గీకరణ చేసిన తరువాత అవసరమైతే ఒక చిల్లర వరుస కూడా కల్పించాలి.
- పట్టీలో అమర్చిన విషయాలు ఒక క్రమరూపంలో ఉండాలి.
- అడ్డువరుస నిలువువరుసలను గుర్తించుటకు నెంబర్లు ఇవ్వాలి.
- శాతాలు, అనుపాతాలు తయారుచేసి పట్టీలో సూచిస్తే చాలా బాగుంటుంది.
- అవసరమైనపుడు పాదసూచికలు వ్రాయాలి.

**చిత్రపటాల ఉపయోగాలు, పరిమితులు :**

- గణాంక ఫలితాలను నమ్మకంగా, ఆకర్షణీయంగా సమర్పణ చేయుటకు చిత్రపటాలు చాలా ఉపయోగ పడతాయి. చిత్రపటాలను నిర్మించినట్లు అయితే అవి దత్తాంశ ఫలితాలను స్పష్టంగా హృదయానికి హత్తుకునే విధంగా ఉంటాయి.
- ఈ విధంగా చిత్రపటాలు విద్యార్థులకు చాలా బాగా ఉపయోగపడుతాయి.
- చిత్రపటాలు ఎంతో ఆకర్షనీయంగా ఫలితాలను వివరిస్తాయి.
- దత్తాంశమును చాలా సులువుగా అర్థం అయ్యేటట్లు చేస్తాయి.
- చిత్రపటాలు తారతమ్య వివేచనకు సహాయపడును.
- చిత్రపటాలు జ్ఞాపక శక్తిని పెంపొందిస్తాయి.
- చిత్రపటాలు విపులీకరణకు పట్టే కాలమును, శ్రమను తగ్గిస్తాయి.
- చిత్రపటాలు ఎక్కువ విషయాలను తెల్పుతాయి.
- ఆర్థిక గణాంక శాస్త్రములో చిత్రపటాలు ప్రాముఖ్యత వివిధ కోణాలలో అధ్యయనం చేయబడును.

**చిత్రపటాలు రకాలు :**

**ఏక పరిమాణ చిత్రాలు**

- సాధారణ బార్ పటాలు
- ఉప విభాజిత బార్ పటాలు
- బహుళ బార్ పటాలు
- శాతపు బార్ పటాలు
- విచలన బార్ పటాలు

**ద్విపరిమాణ చిత్రాలు :**


- దీర్ఘ చతురస్రాలు
- చతురస్రాలు
- వృత్తాలు, నమూనాలు

**త్రిపరిమాణ చిత్రాలు :**

- ఘనాలు
- స్థూపాలు
- గోళాలు
- పిక్టోగ్రాములు
- కార్టోగ్రాములు

**రేఖా చిత్రీకరణ యొక్క లాభాలు :**

- ప్రజలు తమ దృష్టిని గణాంక వివరాలపైకి మరల్చుటకు రేఖా చిత్రాలు బాగా ఉపయోగ పడతాయి.
- రేఖాచిత్రాలు ఆకర్షణీయంగా, ఆసక్తికరంగా ఉంటాయి.
- గణితశాస్త్ర విజ్ఞానం అవసరం లేదు.
- రేఖాచిత్రాలలో దత్తాంశ సమర్పణ చాలా తేలిక
- దత్తాంశమును పోల్చుట చాలా తేలిక
- గణాంక కొలతలను చాలా తేలికగా పొందవచ్చు.
- వదిలివేయబడిన విలువలను అంచనా వేయవచ్చు.
- సగటును ఎంపిక చేయునపుడు పాటించే అంశాలు :
- సగటును ఎంపిక చేయునపుడు గణాంక శోధన ఉద్దేశానికి అనుకూలంగా చేయాలి.
- ఎంపిక చేసిన సగటు దత్తాంశం యొక్క ప్రాథమిక లక్షణాలును తెలియజేయాలి.
- ఉపయోగించే సగటు ఎంపిక దత్తాంశ స్వభావం మీద ఆధారపడి ఉండాలి.
- విస్తృత తరగతుల ద్వారా పౌనఃపున్య విభాజనమును చేయునపుడు మద్యమం సరైన సగటు కాదు.
- దత్తాంశమును సౌష్టవంగా విభాజనం చేయునపుడు మద్యమం,బాహుళకంపరస్పరం ఉపయోగించవచ్చు.
- సగటును ఉపయోగించినపుడు వివిధ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. దీనిద్వారా ఆర్థిక గణాంకశాస్త్రము పరిపూర్ణతను సాధించును.



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

# ఇసుక టిప్పర్ పట్టివేత

## మూడు ట్రాక్టర్లు, జెసిబి పరారు




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి సత్తుకుపాడు గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా తవ్వకాలు నిర్వహించి ఒకచోట నిల్వ ఉంచి రాత్రికి టిప్పర్ ట్రాక్టర్లు ద్వారా అక్రమంగా తరలిస్తున్నట్టు రెవెన్యూ అధికారులకు సమాచారం అందింది. దీంతో రెవెన్యూ అధికారులు రమణయ్య, వీఆర్ఓ శీను కలిసి కామేపల్లి, సతుకుపాడు పంచాయతీ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న క్వారీలను పరిశీలించగా అప్పటికి రాత్రి అయినప్పటికీ అక్కడ 3 ట్రాక్టర్లు, జెసిబి అధికారులు చూసి పరారైనట్టు ఆర్ఐ రమణయ్య తెలిపారు. ఆ ప్రదేశంలో టిప్పర్ అందుబాటులో ఉండటం వాటిని పట్టుకుని సెబ్ అధికారులకు సమాచారం అందించి వీళ్ళపై కేసులు నమోదు చేయాలని రెవెన్యూ అధికారులు తెలిపారు. గదా 15 రోజుల క్రితం ఈ మండలంలో ఎమ్మార్వో సెబ్ అధికారులు కలిసి ఇసుక అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక తరలించకూడదని చెప్పినప్పటికీ వారి మాటలు పక్కన పెట్టి తవ్వకాలు నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం రాత్రి పట్టుబడిన ఇసుక టిప్పర్‌ను సబ్ అధికారులకు స్వాధీనం చేసినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు.

## షాప్‌లు బంద్, 144 సెక్షన్ అమలు



దర్శి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ మంగళవారం జరగనుండగా నియోజకవర్గమైన దర్శిలో పోలీస్‌లు షాప్‌లను మూసివేయించారు. నియోజకవర్గం కేంద్రంలో ఎటువంటి గొడవలు జరగకుండా పోలీస్‌లు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికి మధ్యం దుకాణాలను, బార్, రెస్టారెంట్‌లను ఎక్సైజ్ అధికారులు మూయించగా తాజాగా అన్ని రకాల షాప్, వ్యాపార దుకాణాలను మూయించారు. కౌంటింగ్ సంద ర్భంగా దర్శిలో 144సెక్షన్ అమలులో ఉందని పోలీస్ అధికారులు తెలిపారు. మరో వైపు తాజా నిబంధనలను మైకు ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నారు.

# తుమ్మలచెరువు దర్గాలో టిడిపి అభ్యర్థులు పూజలు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లాను భవిష్యత్తులో అభివృద్ధి ఎలా చేయాలో అనే విషయంపై మార్కాపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కందులు నారాయణరెడ్డి స్వగృహంలో ఆయన ఆహ్వానం మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులందరూ సమీక్ష సమావేశాన్ని నిర్వహించుకున్నారు.

అనంతరం పశ్చిమ ప్రాంతంలో పేరు ప్రఖ్యాతిగాంచిన హజరత్ బాబా ఖాసీం స్వాములను జిల్లా నాయకులందరూ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారందరూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని, అందుకుఈ దేవుని ఆశీస్సులు అందరి యెడల పుష్కలంగా ఉండాలని మొక్కుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ పూజారులతో ఘనంగా పూజలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల ఆంజనేయులు, అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవి కుమార్, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్ బాబు, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డి, దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిని లక్ష్మి, లలిత సాగర్, టిడిపి నాయకులు మార్కాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాధిక మల్లికార్జున్, ఉమ్మడి, బిజెపి, టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రావాలని పూజలు నిర్వహించారు.

# 3495 పార్లమెంట్ సర్వీస్ ఓట్లు రైజ్ కాలేజీకి తరలింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టరేట్ నందు గల ఝున్సీ లక్ష్మి, జిల్లా పోస్టల్ ఓటింగ్ పార్లమెంట్ స్పెషల్ ఆఫీసర్, గారి ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం వచ్చిన 1514 ఒంగోలు పార్లమెంట్ సంబంధించిన సర్వీస్ ఓట్లు వచ్చాయి. వచ్చిన సర్వీస్ ఓట్లును సిసి కెమెరా, ప్రభుత్వ వీడియో సమక్షంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపించి ఎన్ని వచ్చినయో లెక్కించి పోస్టల్ బ్యాలెట్ బాక్సలో వేసి సీలు వెయ్యటం జరిగింది. మొత్తం సర్వీస్ ఓట్లు 6693 గాను జూన్ తేదీ సోమవారం నాటికి మొత్తం 3495 ఓట్లు వచ్చాయి. వీటిని పోలీస్ ఎస్కార్ట్‌తో లెక్కింపు కేంద్రమైన రైస్ కాలేజీకి తరలింపు జరిగింది. జూన్ 4 తేది వచ్చే సర్వీస్ ఓట్లు రైస్ కాలేజీలో ఉదయం 8 గంటల లోపు రిసీవ్ చేసుకుంటారు. ఈజు మిగతా 8 నియోజకవరాలకు సంబదించిన ప్రతీ అసెంబ్లీ ఆర్వో ఉన్న పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కింపు కేంద్రమైన రైస్ కాలేజీకి రావటం జరిగింది.

1. ఆ నియోజకవర్గనికి సంబంధించి ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగుల ఓట్లు,
2. వృర్ధులు వికలాంగుల హోమ్ పోస్టల్ ఓట్లు,
3. ఇతర జిల్లాలలో ఎన్నికల విధులలో పాల్గొని ఓట్లు వేసిన పోస్టల్ ఓట్లు,
4.ఆయా నియోజకవర్గలకు సంబదించిన అసెంబ్లీ సర్వీస్ ఓట్లు, మొత్తం ఓట్లను పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలోరైస్ కాలేజీలోని స్ట్రాంగ్ రూములో బద్రపరచి రూముకు సీలు వెయ్యటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఒంగోలు హెడ్ పోస్టఫీస్, హెడ్ పోస్ట్ మాస్టర్ రాజేశ్వరి, ప్రకాశం డివిజినల్ పోస్ట్ ఆఫీస్ ఏఎస్పీ మధుసూదన్ రావు, వైసీపీ నుండి దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎలక్షన్ రీప్రజెంటీటివ్, బీజేపీ గుర్రం సత్యం, దేవిరెడ్డి రామాంజనేయులు, సిహెచ్ ఏడుకొండలు, వై. కొండారెడ్డి, పిరమిడ్ పార్టీ సూర్య, బిఎస్పీ యర్రయ్య, సినారెడ్డి, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం సాధించుకున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని కష్టజీవులకు వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాత ఎటువంటి పనులు లేక కరువు బారిన, వలసల బాటన పడుతున్నటువంటి స్థితిలో వారికి పనైనా చూపండి తిండి అయినా పెట్టండి అని వ్యవసాయ కార్మిక సంఘం దశాబ్దాలుగా అనేక పోరాటాలు సాగించిందని గుర్తు చేశారు. 2005లో వామపక్షాలు పార్లమెంటులో బలంగా ఉన్న సందర్భంలో ఆనాటి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి ఉపాధి హామీ చట్టాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం వచ్చాక గ్రామీణ పేదల కొనుగోలు శక్తి పెరిగిందని, జీవన ప్రమాణాలు కొద్దిగా మెరుగయ్యాయని తెలిపారు. రానున్న ఎన్నికల ఫలితాలతో ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి నిధులు పెంచడం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు ఆ విధంగా స్పందించకపోతే వ్యవసాయ కార్మిక సంఘాలను కదిలించి ఉద్యమాలు చేయటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములన్ని కబ్జాకు గురవుతున్నాయని, పేదల చేతుల్లో ఉన్న భూములు కూడా పెత్తందారులు, రాజకీయ నాయకులు అక్రమంగా అడ్డగోలుగా ఆక్రమిస్తున్నారని అన్నారు. పేదలకు అనుకూలంగా ఉన్న చట్టాలు హక్కులను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని దీనికి అడ్డుకట్ట వేసే విధంగా ప్రజా ఉద్యమాలు సాగాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు జాలా అంజయ్య, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కులు కేజీ మస్తాన్, కంకణాల వెంకటేశ్వర్లు, గుమ్మా భాలనాగయ్య, బడుగు వెంకటేశ్వర్లు, పట్టపు ప్రకాశం, ఉబ్బా వెంకటేశ్వర్లు, పారాబత్తైన శ్రీను, శీలం ఆది నారాయణ, బడుగు జనార్ధన్, ఈదర సుబ్బారావు, పిల్లి కృష్ణ పాల్గొన్నారు.

# సృజనాచౌదరిని కలిసిన గరటయ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సృజనా చౌదరి ని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ బాచిన చెంచు గరటయ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.